# విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



ఆదివారం 01, జూన్ -2025 4 పేజీలు


## కాకాణిని కలిసిన సజ్జల రామకృష్ణారెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:**నెల్లూరుజిల్లా కెంద్ర కారాగారం లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ని శనివారం జిల్లా జైలులో వైసీపీ నేత సజ్జల రామకృష్ణ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ రాష్ట్రం లో ఏడాది క్రితం అధికారం లోకి రాకముందు బరితెగించి రెడ్ బుక్ లోరాస్తున్నాం అని చేబితే ఏదో అనుకున్నాం కానీ ఇలా రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగిస్తారని ఊహించలేదన్నారు...కనీసం పొగవుంటే నిప్పు ఉంది అనుకోవచ్చు కానీ అసలు సంబంధంలేని విషయంలో అక్రమ కేసులు పెడుతున్నారుఏమిటీ విధానం అన్ని ప్రశ్నించారు. ఎప్పుడో 10 ఏళ్ల క్రితం 5 ఏళ్ల క్రితం ఏదో జరిగిందని ఇప్పుడుకేసులు పెడుతున్నారని విమర్శలు చేశారు.సోషల్ మీడియా కేసులు మొదలు కొని ఇప్పుడు ఆ కేసుల పరంపర పరాకాష్టకు చేరుకుందన్నారు.. అక్రమకేసులు వల్లసాధించేదిఏమివుండదన్నారు.మా వైసిపి నేతలను జైలుకు పంపితే భయ పడతారని అనుకుంటున్నారు కానీ జైలుకువెళితే మరింత గట్టిగా తిరిగి వస్తారనిపేర్కొన్నారు. పోలీసులు గాడి తప్పితే ఎలా ఉంటుంది అనేది గతం లో బీహార్ తదితర రాష్ట్రాల్లో చూసాం ఇప్పుడు ఆంధ్రలో చూస్తున్నామన్నారు. చంద్ర బాబు విత్తిన ఫలాల భవిష్యత్తులో చాలా ఘోరంగా

2

## ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ : మంత్రి నారాయణ

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:**ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం పెన్షన్ రూ.4 వేలు అందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిపొంగూరు నారాయణ పునరుద్ఘాటించారు. శనివారం ఆయన నెల్లూరు నగరపాలక సంస్థ 3 డివిజన్ జాఫర్ సాహెబ్ కాలువ గట్టుపై నివసిస్తున్న లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన ప్రకారం నూరు శాతంహామీలు అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో 68 లక్షల మందికి ప్రతి నెల ప్రభుత్వం ఒకటవ తేదీనే పింఛను అందిస్తున్నదని 1వ తేదీ సెలవు వస్తే ముందు రోజే పెన్షన్లు అందిస్తున్నామని వెల్లడించారు. పెన్షన్ల కోసం సంవత్సరానికి ప్రభుత్వం 32 వేల కోట్లు ఖర్చు చేస్తున్నదన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థలలోనీ 54 డివిజన్లలో 45, 758 మందికి 19 కోట్ల 98 లక్షల 79 వేలు పెన్షన్లుగాపంపిణీ చేస్తున్నామన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 20 828 మందికి 9 కోట్ల 6 లక్షల 84 వేలు వృద్ధులు,వితంతువులు ,దివ్యాంగులకు ప్రతినెలా పెన్షన్లు అందిస్తున్నామన్నారు.నెల్లూరు నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పేర్కొ న్నారు. నగరంలో 54 డివిజన్లలోని మున్సిపల్ పాఠశాలలో 6000 మంది చదువుతున్నారని వారికి నాణ్యమైన విద్య అందించి ఆ పాఠశాలలో 10 వేల మంది చదివే విధంగా చర్యలు తీసు కుంటామన్నారు54 పాఠశాలలను కార్పొరేట్పాఠశాలలుగాతీర్చిదిద్దు తామన్నారు.గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలన వల్ల పరిశ్రమలు వెనక్కు వెళ్లాయని దీనితో ఉపాధి అవకాశాలు తగ్గి యువత పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారని, ఆ మేరకు మంత్రి చంద్రబాబు విద్యాశాఖ మంత్రి లోకేష్ అనేక పరిశ్రమలు తీసుకు వస్తున్నారని వీటిని స్థాపించడానికి మరో రెండు మూడు సంవత్సరాలుపడుతుందన్నారు .పరిశ్రమల స్థాపనకు ఒక ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. జూన్ 12న తల్లికి వందనం పథకం, అదేవిధంగా త్వరలో రైతు సోదరులకు 20 వేలు అందిస్తామని, ఆగస్టు నుండి మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందన్నారు.

**నిరుపేద మహిళలతో మంత్రి ముఖాముఖి.**

పింఛన్ల పంపిణీ చేసిన అనంతరం జాఫర్ కాలువ ఒడ్డున నివసిస్తున్న కుటుంబాల మహిళలతో మంత్రి నారాయణ ముఖాముఖి మాట్లాడారు. కాలువగట్లపై నివసిస్తున్న అతిపేదలు తమ పిల్లలను తిరిగి ప్రారంభిస్తున్న పాఠశాలలో చేర్పించాలని అక్కడ ఎల్కేజీ నుండి 12వ తరగతి వరకు ఉచిత విద్య అందిస్తా మని ,ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం సాయంత్రం స్నాక్స్ ప్రయాణ సౌకర్యం కూడా ఉచితంగా కల్పిస్తామని మహిళలకు తెలిపారు. అవకాశాన్ని వినియోగించు కోవాలని మహిళలకు తెలిపారు..అధికారులు తమ ఇళ్ళను తొలగిస్తామని చెప్తున్నారని తమ ఇల్లు తొలగించకుండా చూడమని మహిళలు మంత్రిని కోరారు .కాలువ పక్కన గోడ నిర్మిస్తామని,ఇల్లు తొలగించకుండా చూస్తామని వారికి మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై ఓ నందన్ స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు .

## రూ.25 కోట్లతో రోడ్డు, బ్రిడ్జి ఏడాదిలో నిర్మాణం-మంత్రి ఆనం

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** మారుమూల గ్రామమైన వీర్లగుడి పాడు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. బుధవారం సంగం మండలం లోని వీర్లగుడిపాడు పంచాయతీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి సిమెంటు రోడ్డును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వీర్లగుడిపాడుతో మంచి అనుబంధం వుందన్నారు. అన్నింటికిదూరంగా వున్న గ్రామానికి రాకపోకలు మెరుగుపరిచిబాహ్య ప్రపంచంతో సంబంధాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పెన్నానది, బొగ్గేరు వాగుతో ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న ఈ లంక గ్రామానికి బొగ్గేరుపై రోడ్డు కం బ్రిడ్జిని నిర్మించి జాతీయ రహదారికి అనుసంధానిం చేందుకు రూ. 25 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం వీర్లగుడిపాడు ప్రజలు ఆత్మకూరు మీదుగా చుట్టూ తిరిగి సుమారు 25 కి.మీ. ప్రయా ణించి సంగం చేరుకునేవారని, దీంతో వీరికి ఎటువంటి కనెక్టివిటి లేకుండా ఎటువంటి సమాచారం తెలియకుండా విసిరేసినట్లుగా ఈ గ్రామం మిగిలిపోయిందన్నారు. ఈరోడ్డు కం బ్రిడ్జి నిర్మాణంతో వీర్లగుడిపాడు ప్రజలు సంగం చేరుకోవాలంటే సుమారు 10 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తే సరిపోతుందన్నారు. అలాగే గ్రామంలోని రోడ్లన్నిటిని కూడా సిమెంట్ రోడ్లుగా మార్చేందుకు చర్యలు చేపట్టామన్నారు.మారుమూల గ్రామాల అభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆనం చెప్పారు. రోడ్డు కం బ్రిడ్జి నిర్మాణంతో వీర్ల గుడిపాడు గ్రామానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. బొగ్గేరుపై ఏడు కిలోమీటర్ల మేర తారురోడ్డు,150 మీటర్ల బ్రిడ్జి నిర్మించేలా అధికారులు ప్లాన్ రూపొందించారని, త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రోడ్డు కం బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం తీసుకుని, పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్కుమార్,ఆర్డీవో పావని, ఎంపిడివో సాలెట్, తహశీల్దారు సోమ్లా నాయక్, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ వైభోగం

**విశాలాంధ్ర-రాపూరు:**రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షే త్రమైన పెంచలకోన క్షేత్రం నందు బ్రహ్మోత్స వాలనంతరం మూడవ శని వారం సందర్భంగా భక్తులతో పెంచలకోన క్షేత్రం గోవింద నామ స్మరణలతో పోటెత్తిన భక్తులు. ఉదయం 4 గం లకు శ్రీ స్వామి వారికి అభిషేకం, 10.30.గం లకు శ్రీ వార్లకు కళ్యా ణోత్సవం, సాయంత్రం 5.30. గం లకు చెంచులక్ష్మీ, ఆదిల క్ష్మి సమేత నరసింహ స్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ఆస్థానం, ప్రధానార్చకులు,వేదపండితుల మంత్రోచ్చరణలతో వైభవంగా నిర్వహించడమైనది ఈ కార్యక్రమా లకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించి తీర్థ ప్రసా దములు స్వీకరించినారు.భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా,అన్నదానం మొదలగు కార్య క్రమాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీని వాసులరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

## సుకుమారన్ ఆశయాలు కొనసాగించడమే నిజమైన నివాళి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:**శాంతి స్నేహ శీలి సాంస్కృతిక ఉద్యమ సారథి ఇస్కఫ్ జాతీయ కార్యదర్శి మాజీ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ టి సుకుమారన్ సంస్మరణ సభ నెల్లూరులోని చెన్నై ఇన్ఫర్మేషన్ హాస్పటల్ సెంటర్ నందు ఇస్కఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. రమేష్ మాట్లాడుతూ ఇస్కఫ్ లో సభ్యుడుగా చేరిన నాటి నుంచితనకు అన్ని విధాలుగా ఎంతో సహాయ సహకారాన్ని అందిస్తూ వచ్చారని నేను ఇస్కఫ్ తరఫున విదేశాల ప్రయాణం చేశారంటే దానికి కారణం సుకుమారన్ ప్రోత్సాహం ఉందని అన్నారు. నెల్లూరులో ఇస్కఫ్ 19వ రాష్ట్ర మహాసభలు జరిపిన నాడు ఆయన తనను వెన్ను తట్టి ప్రోత్సహించి రాష్ట్ర మహాసభలు దిగ్విజయంగా పూర్తి చేసేందుకు తనకు ఎంతో సూచనలు సలహాలు అందజేశారని ఆయన సలహా మేరకు అనడు రాష్ట్ర మహాసభలో దిగ్విజయంగా జరిపామని తెలిపారు. ఇటీవల జరిగిన 20వ రాష్ట్ర మహాసభలు మదనపల్లిలో ఆయన తనకు ఆరోగ్యం సన్నిలేనిందున నేను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్నానని నూతన కమిటీని ప్రతిపాదిస్తూ అందులో నన్ను కార్యదర్శిగా ప్రతిపాదించడం నాకు చాలా గర్వకారణంగా వుంది అటువంటి సుకుమారన్ ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరంగాఉందని రమేష్ అన్నారు.ఇస్కఫ్ రాష్ట్ర సమితి సభ్యులు దయాశంకర్ మాట్లాడుతూ కామ్రేడ్ సుకుమారన్ఇస్కఫ్ కు చేసిన సేవలను స్మరించుకొని ఆయనకు ఘనంగా నివాళి అర్పించే సభలో పాల్గొనడం అంటే చాలా బాధాకరంగా ఉన్నదని సుకుమారన్ కేరళ రాష్ట్రంలో జన్మించి విద్యార్థి దశ నుంచి మామపక్ష భావాలు ఆకర్షితులై తదనంతరం బిఎస్ఎన్ఎల్ లో ఉద్యోగిగా పనిచేస్తూఉద్యోగరీత్యా విశాఖపట్నం రావడం అక్కడ నుండి ఇస్కస్ లో పాల్గొంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర అధ్యక్షుడిగా కార్యదర్శిగా పలు సేవలు అందిస్తూ అనంతరం జరిగిన పరిణామాలలో మార్పు చెందిన ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా విశాఖపట్నంలో పలుమార్లు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడమే కాక ఈ విశాఖపట్టణంలో ఎక్కడ సాంస్కృతిక కార్యక్రమం జరిగిన అందులో సుకుమారన్ పాత్ర లేదు అంటే అతిశయోక్తి కాదని అదేవిధంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో స్నేహభావంతో మెలిగే వ్యక్తి సుకుమారన్ అని అన్నారు. ఈరోజు ఆయన మన మధ్య భౌతికంగా లేకపోయినా ఇస్కఫ్ ఉన్నంతకాలం సభ్యుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు ఈరోజు సుకుమారన్ మన నుంచి దూరమైన ఆయన ఆశయాలను కొనసాగించవలసిన బాధ్యత మన పైన ఉన్నదని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి ప్రత్యేక ఆహ్వానితురాలు మహాలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు ప్రతాప్ రెడ్డి,మాధవి,సుజాత,రాజేశ్వరి,అపర్ణ, అన్నపూర్ణ, లతోపాటు పలువురు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు.

## కాకాణిని కలిసిన సజ్జల రామకృష్ణారెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఉంటాయన్నారు.లాఠీ లు పట్టుకుని బూట్ కాల్ పెట్టీ కొట్టడం,బట్టలు లేకుండాడ్యాన్సులు వేయడం లాంటి ఘోరమైన విషయాలు జరుగుతున్నాయన్నారు.మా ప్రభు త్వం వస్తె అన్నీ తిరిగి చెల్లిస్తాంఅన్నారు. ఈ కార్య క్రమంలో సజ్జల రామకృష్ణారెడ్డి వెంట ఎమ్మె ల్సీలు పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మేరీగా మురళి మాజీ ఎమ్మెల్యేలు పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి కాకాని గోవర్ధన్ రెడ్డి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మీ వెంట పార్టీ పార్టీ కార్యకర్తలు ఎల్లవేళలా అండగా ఉంటారని మీరు మనోధైర్యంగా ఉండాలని కడిగిన ముత్యముల కాకాని గోవర్ధన్ రెడ్డి నిర్దోషిగా బయటికి రావడం జరుగుతోందని తెలిపారు.

## నేటినుండి రేషన్ డీలర్ల ద్వారా సరుకుల పంపిణీ :రాష్ట్ర పౌరసరఫరాలశాఖడైరెక్టర్ వేమిరెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:**ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలకమైన నిత్యావసర వస్తువుల పంపిణీలో ప్రభుత్వం ఒక అడుగు ముందు కేసి మార్పులకు శ్రీకారం చుట్టిందని, సరుకులు అందించే క్రమం లో గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతో ఎండీయూ వాహనాల ద్వారా పంపిణీ రద్దుచేసి రేషన్ డీలర్ల ద్వారా పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పేర్కొన్నారు.శనివారం నగరంలోని హరినాథ్ పురం లో వేమిరెడ్డి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. జూన్ 1 నుండి సరుకుల పంపిణీ ఆయా రేషన్ డీలర్ల ద్వారా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామ న్నారు.ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు చౌక దుకాణాల ద్వారానే రేషన్సరుకులుఇవ్వాలని నిర్ణయించింద న్నారు.నిత్యవసర సరుకులను చౌక దుకాణాలలో పారదర్శకంగా పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.అందుకు సంబంధించి దుకాణాల్లో సరుకుల నిల్వల వివరాలను నోటీసుబోర్డ్ ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా చర్యలు చేపట్టామన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం వద్ద జరుగు నిరసనను జయప్రదం చేయండి

36

**విశాలాంధ్ర-కందుకూరు :** జూన్ 2వ తేదీన పేదలందరికీ పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గృహ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని కోరుతూ మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య తెలిపారు. శనివారం స్థానిక కోటారెడ్డి భవన్ లో సిపిఐ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పి.మాలకొండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలల్లో భాగంగా పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా తాసిల్దార్ కార్యాలయం వద్ద జూన్ రెండవ తేదీన కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని, ప్రభుత్వం వచ్చి సంవత్సర అయిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు ఎస్కే హుస్సేన్, వై. ఆనంద్ మోహన్, కే మురళి, నత్త రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరు భాను ప్రకాష్‌కు అభినందనలు - ఎంపీ వేమిరెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:**నెల్లూరు జిల్లా అల్లూరు మండలం ఇందుపూరులో పుట్టి కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్ గా నియమితులైన ఏటూరు భాను ప్రకాష్ కిఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. తన సొంత గ్రామమైన ఇందుపూరు నుంచి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్ గా నియమితులు కావడం అభినందనీయ మన్నారు. ఇందుపూరు గ్రామానికి చెందిన వ్యక్తిగా ఇది ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. ఇది జిల్లాతో పాటు ఇందు పూరు గ్రామ ప్రజలకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

## జమ్ము మానేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**విశాలాంధ్ర - అనంతసాగరం :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని జమ్మమానుకుంట వద్ద వెలిసి ఉన్న వెంకయ్య స్వామి గుడి వద్ద ఉన్న జమ్ము మానే శ్వర ఆలయంలో వల్లూరు రామిరెడ్డి, ప్రభావతమ్మ ఆధ్వర్యంలో వారి కుమారులు వల్లూరు వెంకటరమ ణారెడ్డి, సుబ్బారెడ్డి దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రాభి షేకం, అభిషేకం, పాలాభిషేకం చేశారు. జమ్ము మానేశ్వరునికి,భవానీ మాతకు ప్రత్యేకంగా వస్త్రాలను సమర్పించారు. అనంతరం వెంకయ్య స్వామి ఆలయంలో వెంకయ్య స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు, పల్లకి సేవ, భజన కార్యక్రమాలు నిర్వహించారు. 250 మంది భక్తులకు పైగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా యాక్టివిటీ కార్యదర్శి బట్రెడ్డి జనార్ధన్ రెడ్డి, సద్ద రవీంద్రారెడ్డి, టీడీపీ నేత తిరుపతి నాయుడు, కేత శ్రీనివాసులు రెడ్డి, మెట్టుకూరు సుబ్బారెడ్డి, మెట్టుకూరు జనార్ధన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు వల్లూరు రాజేష్ రెడ్డి, వైసీపీ నేత కేత రవీంద్రారెడ్డి, బట్రెడ్డి నాగేంద్ర రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## కాకాణి అక్రమ అరెస్టుపై విచారణ జరిపించాలి : పూజిత

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:**నెల్లూరు జిల్లా కలెక్టరేట్ లోజిల్లా పరిషత్ చైర్పర్సన్ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీలుపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరిగ మురళి,మాజీ ఎమ్మెల్యేకిలివేటి సంజీవయ్య మాజీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ఆనం విజయ కుమార్ రెడ్డి ల తో కలిసి.కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తూ. ఇంచార్జి కలెక్టర్ ని కలిసి మెమరాండం అందజేసి విచారణ జరిపించాలని కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె.కాకాణి పూజిత కోరారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కాకాని గోవర్ధన్ రెడ్డి ఎలాంటి తప్పు చేయలేదని కూటమి ప్రభుత్వంఅక్రమకేసులు బనయించిం దన్నారు.ఈ కేసునుసిబిఐకిఅప్పగించినిష్పక్షపాతంగా విచారణ జరిపించాలనిఆమె డిమాండ్ చేశారు. ఆధారాలు లేకుండా ఈరోజు ప్రభుత్వం కాకాణి పై అక్రమకేసు బనాయించి కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు.ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసును చూసి రాష్ట్ర ప్రజలందరూ నివ్వేరబోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్లన సామాన్య ప్రజలు ఏ విధంగానష్టపోతున్నారో తెలియజేస్తూన్నారన్న. ఒకే ఒక కారణంతో కాకాణి గోవర్ధన్ రెడ్డి పై అక్రమ కేసు బనాయించారని తెలిపారు.అనేక సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి.కూటమి ప్రభుత్వ నేతలు.. పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు.ఈ అక్రమ కేసుకు సంబంధించి గతంలోనే అధికారులువిచారణ జరిపిఎక్కడఎలాంటి తప్పులేదనిరిపోర్ట్ ఇచ్చినప్పటికీమళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కక్షపూరితంగానే గోవర్ధన్ రెడ్డి ని ఈ కేసులో ఇరికించారన్నారు. రకరకాల సెక్షన్లు కింద గోవర్ధన్ రెడ్డి పై కేసులు నమోదు చేసి ఆయనకి న్యాయస్థానాల్లో బెయిల్ రాయ కుండా నిర్బంధించాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ నేతలు ఈరోజు ఎలా అయితే అక్రమ కేసులు బనాయి స్తునారో.. వాటన్నిటినీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపేక్షించబోదని.. వైయస్ జగన్మోహన్ రెడ్డిఇప్పటికే తెలియజేసియున్నారని అన్నారు. అనంతరం కలెక్టరేట్ గేటు వద్దకాకాణి అక్రమ అరెస్టును ఖండిస్తూవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలుపెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒక రోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ :ఎంపిడిఓ భవాని

**విశాలాంధ్ర-రాపూరు:** కూటమి ప్రభు త్వం వచ్చిన తర్వాత సామాజిక పెన్షన్లు ప్రతి నెల 1వ తేదీ పంపిణీ చేస్తున్నారు. ఒకటవ తేదీ ఆదివా రం సెలవు దినం కావడం వలన ముందు రోజే ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ చేస్తుంది. రాపూరు మం డలంలో తెల్లవారుజాము నుండే పెన్షన్లు పంపిణీ చెయ్యడం జరి గింది. మండలం మొత్తం 6355 వృద్ధాప్య, వితంతు పెన్షన్లు ఉండగా శనివారం నాడే 5805 మందికి పెన్ష న్లు పంపిణీ చెయ్యడం జరిగిందని ఎంపిడిఓ మారెళ్ల భవాని తెలిపా రు.మిగిలిన 550 మంది ఇళ్లలో లే కపోవడం, అందుబాటులో లేని కారణాల వలన ఇవ్వడం జరగలే దని మరుసటి రోజు మిగిలిన వారికి పూర్తి స్థాయిలో ఇవ్వడం జరుగు తుందని ఆమె తెలిపారు. ముందు రోజే పెన్షన్లు లభించడం వలన ప్రజ లు సంతోషం వ్యక్తం చేసారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన: ఎంపీడీవో

**విశాలాంధ్ర-మనుబోలు:**ండలంలోని వీరంపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎంపీడీవో జలజాక్షి,సచివాలయ సిబ్బందితో కలిసి శనివారం పంపిణీ చేశారు. ఒకటవ తేదికి ఒక్క రోజు ముందే స్వయంగా ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ పంపిణీ చేయడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

## జూన్ 2న సిపిఐ నాయకత్వంలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:**జూన్ 2వ తేదీ ఇళ్ల స్థలాల గురించి మండల కేంద్రాలలో కలెక్టరేట్ వద్దజరిగే ధర్నా జయప్రదం చేయండి. అని ఇందుకూరుపేట మండలం సిపిఐ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి వాల్ పోస్టర్లు రిలీజ్ చేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాకముందు నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు పేదలకు భూమి కేటాయించి ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు అయితే అధికారం చేపట్టి దాదాపు సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఎక్కడ కూడా ఇళ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవు టిట్కో గృహాలలో మౌలిక సదుపాయాలు లేవు ప్రజలు ఇళ్లల్లో చేరాలంటే భయపడుతున్నారు మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలి అదేవిధంగా సూపర్ సిక్స్ అమలు చేయాలి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి ప్రజా సమస్యల పైన జూన్ రెండవ తేదీ కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం ఉంది కావున లబ్ధిదారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, మాభాష, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉన్నత స్థితికి చేరాలంటే శ్రమించక తప్పదు : కావ్యక్రిష్ణారెడ్డి

**విశాలాంధ్ర-కావలి :**యువత ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థితికి చేరాలంటే శ్రమించక తప్పదని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. శనివారం కావలిలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళా శాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ మరియు సిడాప్ ఆధ్వ ర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో 22 కంపెనీలు దాదాపు 1200 మందికి ఉద్యో గాలు కల్పించనున్నాయి. ముందుగా కాలేజీలోని మాగుంట సుబ్బ రామరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జీతం ఎంత అనేది కాకుండా ముందుగా ఉద్యోగంలో చేరాలని, ఆ తర్వాత లక్ష్యాలు సాధించేందుకు తమ వంతు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. గత ఐదు సంవత్సరాలుగా విధ్వంసమైనటువంటి పరిస్థితులలో యువత నిర్వీర్యమై ఉపాధి లేక రోడ్ల మీద తిరిగే పరిస్థితులు రావడం జరిగిం దన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో భారీ పరిశ్రమలు రానున్నాయని, ఈ ఐదు సంవత్సరాల్లో 20 లక్షల మంది విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వాలనే దృఢ సంకల్పంతో యువనాయకుడు నారా లోకేష్ బాబు కృషి చేస్తూ, ఎన్నో పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొని వస్తున్నారని తెలిపారు. ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీ యాజమాన్యం ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి వాళ్ళ విద్యార్థులకు జాబ్ మేళా ద్వారా కొన్ని వందల మందికి ఉద్యోగ కల్పన చేస్తున్నారని తెలిపారు. ఈ రోజు జాబ్ మేళా నిర్వహించిన ఎంఎస్ఆర్ డిగ్రీ కాలేజీ వారిని

ప్రత్యేకంగా అభినందిస్తూ ఉన్నామని తెలిపారు. మీ కుటుంబం గర్వంగా తలెత్తుకొని తిరిగే విధంగా ఉండాలి అంటే కష్టపడక తప్పదని, కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే అదృష్టం మీ వశం అవు తుందని తెలిపారు. ఈ వయసులోనే ఎవరైతే సాధన చేసుకుం టారో, ఎవరైతే క్రమశిక్షణను అలవర్చుకుంటారో, ఎవరైతే మోటి వేట్ చేసుకొని తమ జీవితానికి క్రమబద్ధంగా తమ జీవితానికి బాటలు వేసుకుంటారో వాళ్లే ముందుకు పోగలరన్నారు. కాబట్టి మీరు గమ్యం వెతుక్కోవాలి. మీ గమ్యం పర్ఫెక్ట్ గా ఉండాలన్నారు. వేసుకునే దారి సక్రమంగా ఉంటే మీ జీవితం కూడా సక్రమంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ గుంటు పల్లి రాజ్ కుమార్ చౌదరి, కాలేజీ ప్రిన్సిపల్ ఉమ, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధులు ఖయూమ్, సిడాప్ ప్రాజెక్ట్ ఆఫీసర్ హైమావతి, కళాశాల సిబ్బంది, నిరుద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులు మానుకోవాలి: సర్పంచ్ వెంకటరమణయ్య

**విశాలాంధ్ర:-మనుబోలు :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులు మానుకోవాలని మనుబోలు మండలం కొలనుకుదురు సర్పంచ్ వెంకట రమణయ్య సూచించారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పై కూటమి ప్రభుత్వం అక్రమ కేసును తీవ్ర స్థాయిలో ఖండించారు. అబద్ధపు అట్రాసిటీ కేసు నమోదు చేసి మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. సర్వేపల్లి ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. అక్రమకేసులకు భయపడేది లేదని, సర్వేపల్లి నియోజకవర్గం వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలసికట్టుగా కాకాణి గోవర్ధన్ రెడ్డికి అండగా ఉంటామన్నారు.కాకాణి ఆణిముత్యం లాగా వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి పొరపాటు తప్పదన్నారు.

## రాణి అహల్య బాయ్ వాల్కెర్ జయంతి వేడుకలు

**విశాలాంధ్ర-రాపూరు:** బీజేపీ మండల అధ్యక్షులు దూడల పెంచలయ్య, ప్రదాన కార్యదర్శి తిక్కమనెని వేంకట రత్నం ఆధ్వర్యంలో రాణి అహల్య బాయ్ వా ల్కెర్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ముందుగా అమెచిత్రం పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తర తరాల స్ఫూర్తి భారతదేశమంతటదేవాలయాలను పునరుద్దరించటంలో ఆమె చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. సుమారు 30 సంవత్సరాలు మాల్వ రాజ్యాన్ని పరిపాలించింది. ఆమె రాజ్యాన్ని భయంకర దోపిడీ దారుల దగ్గరనుండి, ఇతర దుండగలనుండి, రాజ్యాన్ని రక్షించింది.యుద్దాలలో స్వయంగా సైన్యానికి నాయకత్వం వహించారు. ఇప్పుడు మనం మహిళా సాధికారిత కోసం మాట్లాఫుతున్నాంగాని శతబ్దలా క్రితమే మహిళలను ముందుకు నడిపించిన ఘనత అహల్యబాయ్‌దేనన్నారు. తూర్పున గుజరాత్ లోని ద్వారకా నుండి నాసిక్, వారణాసి, ఉజ్జయిని, ఘయా, సోమనాధ్ ఆల యాలను పునరుద్దరించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు దూడల పెంచలయ్య, ప్రధాన కార్యదర్శి తిక్కమనేని వెంకటరత్నం, ఏగురు కృపావతి, లక్ష్మమ్మ, నరికె శివ, శంకరయ్య, సుబ్ర హ్మణ్యం,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందుగానే జూన్ పెన్షన్

**విశాలాంధ్ర-మనుబోలు:** రాష్ట్ర ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి మనుబోలు మండలంలో ఒక్క రోజు ముందుగానే జూన్ నెల పెన్షన్ ఇచ్చిన బండేపల్లి టీడీపీ పార్టీ అధ్యక్షులు ఉడతా మస్తానయ్య, ఉపాధ్యక్షులు యరగల రమేష్, నాయకులు ఉడతా రవి, ఉడతా రాజగోపాల్, ఉడతా రాజేంద్ర, యరగల సుధాకర్, అవులమల్లికార్జున, మేకల నాగరాజు అధికారులు ముందుగా పెన్షన్ అందుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలిచేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను రాబోయే రోజుల్లో అమలు చేయబోతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.శనివారం బండేపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, వృద్ధులకు, వితంతువులకు,వికలాంగులకు,లబ్దిదారుల గృహాలకు నేరుగా వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు.

## సామాజిక పింఛన్ల సృష్టికర్త ఎన్టీఆర్

**విశాలాంధ్ర-ముత్తుకూరు :** రాష్ట్రంలో తొలిసారిగా సామాజిక పింఛన్ల పథకాన్ని ప్రవేశపెట్టింది స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం మండలంలోని పెడతా పోలూరు, ముసునూరు వారి పాలెం పంచాయతీలలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి సంక్షేమ ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ నీ నందమూరి తారక రామారావు ఏర్పాటు చేసిన తొమ్మిది నెలల్లోని అధికారంలోకి వచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ దేని ఆయన తెలిపారు.సర్వేపల్లిలో 38,497 మంది ఎన్టీఆర్ భరోసా పింఛన్లు తీసుకుంటున్నారన్నారు.జూన్ 12 నుంచి వితంతువులకు మరో 2 వేలు కొత్త పింఛన్లు అందుకోబోతున్నారన్నారు.ప్రతి నెలా ఒక్క సర్వేపల్లిలోనే రూ.16.64 కోట్లు పింఛన్ల రూపంలో పంపిణీ జరుగుతోందన్నారు.జిల్లాలో 3 లక్షల 2 వేల 608 మందికి ప్రతి నెలా 131.51 కోట్లు పింఛన్ రూపంలో అందుతుం దన్నారు.అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా ప్రతి రైతుకు కేంద్ర నిధులు(రూ.6 వేలు)తో కలిపి రూ.20 వేలు అందజేయబోతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, నాయకులు మునుకూరు రవికుమార్ రెడ్డి, సన్నా రెడ్డి సురేష్ రెడ్డి, ముసునూరు రామ్మోహన్ రెడ్డి, కొత్తపల్లి రమేష్ కుమార్ , ఆలూరు విష్ణువర్ధన్ రావు,దండు శ్రీనివాసులు, ఈపూరు మున్రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, బాబులు, మహేష్, కరిముల్లా, పెంచలయ్య, పడాల నర్సారెడ్డి, పల్లికొండ సీనయ్య, మారం రెడ్డి విక్రం రెడ్డి, శోభన్, జనార్ధన్, కావలి విజయ్ కుమార్ , రాజకుమారి,దాసరి రమేష్, పేడకాల రమేష్ కాంతారావు, రాగాల శివకృష్ణ, బోలిగర్ల శ్రీను, సుంకర శ్రీనివాసులు, అక్కయ్య గారి ఏడుకొండలు, ఎల్లం గారి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు - ఎంపీ వేమిరెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** కడపలో మూడు రోజుల పాటు అత్యంత ఘనంగా నిర్వహించినతెలుగుదేశం పార్టీ మనాడు కార్యక్రమములో పాల్గొని, విజయవంతం చేసిన జిల్లాపార్టీ నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు నెల్లూరు పార్లమెంటుసభ్యులు ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కడపలో ఈనెల 27, 28,29 మూడు రోజులపాటు నిర్వహించిన మహానాడు కార్యక్రమం దిగ్విజయంగా ముగిసిందని,ప్రత్యేకించి మహానాడులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి జాతీయ అధ్యక్షులుగా ఎన్నిక కావడం సంతోషకర విషయం అన్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తకు ఉన్న విలువను ఈ మహానాడు ప్రస్ఫుటం చేసిందన్నారు. యువనేత, మంత్రి నారా లోకేష్ బాబు చేసిన ప్రసంగం అందరిని ఆకట్టుకుందని,భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా నేతలకు, కార్యకర్తలకు, అభిమానులకు గొప్ప సలహాలు, సూచనలను అందజేశారన్నారు.ఈ మహానాడులో తొలిసారి ఎంపీగా పాల్గొనడం ఎనలేని ఆనం దాన్ని ఇచ్చిందన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. మహానాడు నిర్వహణలో ఎందరో నేతలు కీలకంగా వ్యవహరించారని, ప్రతి ఒక్కరి కష్టంతో మహానాడు విజయవంతం అయ్యిందన్నారు. రవాణా దగ్గర నుంచి భోజనాల వరకు అన్ని విభాగాలు కలిసి పనిచేయడంతోనేఈవిజయం సాధ్యమైందని తెలిపారు.పార్టీఅధినేత అదేశాలను అమలుచేస్తూ ముందుకుసాగుతామని, ప్రభుత్వానికి, పార్టీకి మరింత మంచి పేరు తెచ్చేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు

**విశాలాంధ్ర-కావలి :** కావలి మండల లోక్ అదాలత్ ఆధ్యర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు అడిషనల్ జుడిషియల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేట్ జి.విక్రమ్ సింన్హా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అక్కడ వున్న ఖైదీలకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు, ఖైదీలకు కొన్ని చట్టాలను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి, నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలని, మంచిగా మెలగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్, మెంబర్.యం.మాలకొండారెడ్డి, జైలు సూపరింటెండెంట్ టీ వి.చిన్న సుబ్బయ్య, జైలు సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధు వృద్దాశ్రమంలో పింఛను పంపిణీ

**విశాలాంధ్ర-కావలి :** కావలి పట్టణానికి 12 కి మీ దూరంలో ఉన్న ఏలూరుపాడు గ్రామంలోని మధు వృద్ధాశ్రమంలో శనివారం పింఛను పంపిణీ కార్యక్రమం జరిగింది.లింగసముద్రం కి చెందిన మోహన్ రావు అనే వృద్ధునికి, బిట్రగుంట కి చెందిన బొచ్చు బుజ్జమ్మ కి సాలిపేట సచివాలయం సిబ్బంది పింఛను పంపిణీ చేశారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన పింఛను ఏ ఆధారం లేని వృద్ధులకు ఎంతో ఆసరాగా ఉంటుందని, ఈ పింఛను వల్ల ఎంతోమంది వృద్ధులు వీధిన పడ కుండా బ్రతుకు జీవనం సాగిస్తున్నారని, అదేవిదంగా ఆశ్రమానికి వచ్చి వృద్ధులకు పింఛను ఇచ్చిన సాలిపేట సచివాలయం సిబ్బందికి నిర్వాహకులు దామ మధుసూదన రావు ధన్యవాదాలు తెలిపారు.

## పదవీ విరమణ సందర్భంగా ఎంఈవోకి ఘన సన్మానం

**విశాలాంధ్ర-జలదంకి :** జలదంకి మండల ఎంఈఓ గా బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ చేసిన కె శ్రీధర్ ను పలు శాఖల అధికారులు, వివిధ పార్టీల నేతలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. శనివారం జలదంకి లోని స్థానిక కళ్యాణ మండపంలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఉపాధ్యాయులు నిర్వహించారు. ఉపాధ్యాయునిగా, ఎంఈఓ గా శ్రీధర్ చేసిన సేవలను కొనియాడారు. ఎంఈఓ తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఈఓ నాగేశ్వరరావు, జలదంకి టిడిపి కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, బిజెపి నేతలు మారెళ్ళ బ్రహ్మారెడ్డి, వడ్డే శ్రీనాథ్ రెడ్డి, వైసిపి నేత వాకా మహదేవరెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పలు మండలాల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## తెగచర్ల గ్రామంలో తిరంగా ర్యాలీ

**విశాలాంధ్ర-రాపూరు:** మండలంలోని తెగచర్ల గ్రామంలో తిరం గా ర్యాలీ కార్యక్రమం జరిగిందని దూడల పెంచలయ్య తెలిపారు ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన భారతీయ సైనికులకు సంఘీ భావంగా గ్రామప్రజలు ఈ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వడ్లపల్లి శివయ్య, వడ్లపల్లి మని, పెంచలయ్య, బాంపెం సిద్దయ్య, పెద్దయ్య, దండు చిన్నయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పిరమిడ్ ధ్యాన కేంద్రంలో యోగా శిక్షణ

**విశాలాంధ్ర-జలదంకి :** మండలంలోని చామదల పిరమిడ్ ధ్యాన కేంద్రంలో శనివారం యోగా శిక్షణా తరగతులు, అలాగే జూన్ 21 యోగ డే సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించబడే యోగ పోటీలలో పాల్గొనేందుకు పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనేందుకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యాధికారులు విజయ కుమారి, చంద్రశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## షాదీ మంజిల్ ఆధునీకరణ పనులు పరిశీలించిన కావలి ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-కావలి :** కావలి పట్టణం 22వ వార్డు వెంగల రావు నగర్ లోని షాదీ మంజిల్ ఆధునీకరణ పనులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం పరిశీలించారు.నాయకులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలని, త్వరితగతిన పనులు పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, డిఈ సాయిరాం, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## కలువాయిలో పింఛన్ల పంపిణీ

**విశాలాంధ్ర-కలువాయి :** మండలంలో వివిధ రకాల పింఛన్ల కు సంబంధించి 6256 ఉండగా శనివారం ఒక్క రోజే 5674 పింఛన్ల పంపిణీ జరిగినట్లు ఇన్చార్జి ఎంపీడీవో యం, భవాని తెలిపారు. .

## కార్యకర్తల సందడితో మహానాడు పండుగ శోభ - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**విశాలాంధ్ర-నెల్లూరు టౌన్:**అంగరంగ వైభవంగా పండుగ వాతావరంలో జరిగిన మహానాడు విజయవంతంలో టిడిపి కార్యకర్తల పాత్ర కీలకం అన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఒక ప్రకటనలో మహానాడు విజయానికి కృషి చేసిన కోవూరు నియోజకవర్గ టిడిపి క్షేత్ర స్థాయి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియ చేసారు. పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావంతో పని చేస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. మహానాడు స్ఫూర్తిగా కొత్త పాత నాయకులు ఐకమత్యంగా పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానన్నారు. మహానాడు సందర్భంగా స్వచ్ఛందంగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల ఉత్సాహం కోవూరు నియోజకవర్గం టీడీపీకి కంచుకోట అని చాటి చెప్పేలా ఉందని ప్రసంశించారు.

## శ్రీ భగవాన్ వెంకయ్య స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు

**విశాలాంధ్ర -మనుబోలు:**మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి విశ్వనాథ స్వామి దేవస్థానం వద్ద శనివారం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం వెంకయ్య స్వామికి నూతన పట్టు వస్త్రాల సమర్పణ దుని పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా సోమాల వెంకట కృష్ణారెడ్డి రాజేశ్వరి వారి మనవడూలు ఏడుగురి సాహస్ రెడ్డి స్తైన్ రెడ్డి జన్మదినం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

## సీతారామస్వామి విగ్రహా ప్రతిష్టా కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం** :మండలంలో చుండి పంచాయతీలోని కాకర్ల పాలెంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతా రామస్వామి విగ్రహా ప్రతిష్టా కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ముందుగా వేద పండితులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు.

అనంతరం ఆలయ మండపంలో అర్చకులు వేద ఆశీర్వాదం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని నియోజక వర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఇంటూరి నాగేశ్వరరావు గారికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై డప్పు వాయిద్యాలతో, బాణాసంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహాం, నల్లబోతుల కొండలరావు, హరికృష్ణ, లక్ష్మీ, బ్రహ్మయ్య, రమణయ్య మరియు ఇతర నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎంతో సంతృప్తితో వెళ్తున్నా :డివిజనల్ సహకార అధికారి సుధా భారతి

**విశాలాంధ్ర -నెల్లూరుటౌన్:** నెల్లూరు డివిజనల్ కో ఆపరేటివ్ అధికారిగా విధులు నిర్వహించే అవకాశం నాకు రావడం మహద్భాగ్యంగా భావించానని బాలిరెడ్డి సుధా భారతి అన్నారు. ఆమె పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా శనివారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో అభినందన సమావేశం నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని డివిజనల్ సహకార అధికారి బాలిరెడ్డి సుధా భారతి మాట్లాడుతూనెల్లూరుడివిజనల్ కో ఆపరేటివ్ అధికారిగా విధులు నిర్వహించే అవకాశం నాకు రావడం మహద్భాగ్యంగా భావించానన్నారు. ఆమె పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా శనివారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమని, వృత్తిలో ఉన్నప్పుడు చేసిన సేవలే చిరకాలం గుర్తుండిపోతాయని అన్నారు.అనంతరం సుధా భారతి దంపతులను శాలువా కప్పి సన్మానించారు. శేష జీవితాన్ని సుఖమయంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు, డిసీవో గుర్రప, మురళీకృష్ణ యాదవ్,రాపూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ ఎస్పీ నరసింహం యాదవ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

## పాలస్తీనా ముఖచిత్రం" రైతుకూలీ సంఘం పుస్తకావిష్కరణ సభ

**విశాలాంధ్ర-కావలి :** కావలి లోని శ్రీ సాయి డిగ్రీ కాలేజీలో రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సునీత అధ్యక్షత వహించగా ఏపీటీఎఫ్ మాజీ పట్టణ నాయకులు, రిటైర్డ్ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు పుస్తకావిష్కరణ చేశారు. వక్తలుగా 'ఉపాధ్యాయ' పత్రిక సంపదక వర్గ సభ్యులు గురునాథ శర్మ, ముస్లిం జేఏసీ నాయకులు ముక్తి ఖలీల్ అహ్మద్ మౌలానా గులాం రసూల్ , అబూ సులేమాన్ మౌలానా రషీద్ ఏ ఐఎఫ్టియు న్యూ నాయకులు ఎల్ లక్ష్మిరెడ్డిమాట్లాడగా, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ శ్యామల వక్తలను వేదికపైకి ఆహ్వానించారు. వక్తలు మాట్లాడుతూ ఇజ్రాయిల్ అమెరికా మద్దతు తో పాలస్థినా జాతిహనన కార్యక్రమాన్ని సాగిస్తుందని, మధ్య ప్రాచ్యం చమురు వనరుల కోసం, సూయజ్ కాలవ మీద పెత్తనం కోసం, అమెరికా ఇజ్రాయిల్ ను అరబ్ దేశాలపై యుద్ధానికి దింపుతుందని, ప్రపంచంలో అమెరికా దేశాల మధ్య యుద్ధాలను ప్రోత్సహిస్తూ ఆయుధాలను అమ్ముకుంటుందని, ప్రపంచశాంతికి ప్రపంచంలోని ప్రజలందరూ పాటుపడాలని, ఐక్యరాజ్యసమితిని అమెరికా తమ కీలుబొమ్మగా మార్చుకుందని, అమెరికా సామ్రాజ్యవాదం పై ప్రపంచ ప్రజలంతా పోరాడాలని, మోడీ అధికారంలోకి వచ్చాక జాతి అహంకార ఇజ్రాయిల్ అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, పాలస్తీనా శరణార్థులకు పంపుతున్న ఆహార పదార్థాలు ట్రక్కులను వెళ్ళనివ్వకుండా ఇజ్రాయిల్ అడ్డుకుంటూ ఆకలి చావులకు గురి చేస్తున్నారని, జాతి అహంకార ఇజ్రాయిల్ పాలస్థినాకు మాత్రమే ముప్పు కాదని, ప్రపంచ ప్రజలందరి కీ ముప్పని , పాలస్తీనా కు ప్రపంచ ప్రజలంతా సంఘీభావం తెలపాలన్నారు.

## అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం : శాసనసభ్యులు ఇంటూరి

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం:**మండలంలోని చుండి పంచాయతీ కాకర్ల పాలెంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పెన్షన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో పింఛనుదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఒకటో తేదీ సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే పెన్షన్ల కోసం 34 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు.పేదలకి ఎప్పటికప్పుడు పెన్షన్లు పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. ఏదైనా విపత్కర పరిస్థితుల్లో లబ్ధిదారులు ఒక నెలలో పెన్షన్ తీసుకోక పోయినా కానీ, తరువాత నెలలో పెన్షన్ ఒకే సారి తీసుకునే అవకాశాన్ని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల్పించారని తెలియజేశారు.త్వరలో చదువుకునే పిల్లలు ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి జూన్ 12న తల్లికి వందనం పథకం, అన్నదాత సుఖీభవ ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్సు పథకం వంటి పథకాలను అమలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి సంక్షేమ క్యాలెండర్‌ను ప్రకటించారని తెలియజేశారు.ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం మరియు 5 రూపాయలకే అన్నా క్యాంటీన్‌లో భోజనం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలుపరుస్తుందని, నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీను కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండలం ఎంపీడీవో నరేంద్ర దేవ్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, సచివాలయం సిబ్బంది మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కాకుమాని హర్ష గ్రామ పార్టీ నాయకులు నల్లబోతుల కొండలరావు, హరికృష్ణ, లక్ష్మి, బ్రహ్మయ్య,రమణయ్య, మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-కావలి :** కావలి పట్టణంలోని 18, 29వ వార్డులలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ తో కలిసి శనివారం పంపిణీ చేశారు. ఒకటవ తేదికి ఒక్క రోజు ముందే ఎమ్మెల్యే స్వయంగా ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ పంపిణీ చేయడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

## స్మశాన వాటికలో నాలుగు దహనశాలలకు ఎమ్మెల్యే శంకు స్థాపన

### దాత రమేష్ రెడ్డి, రోటరీ క్లబ్ ప్రతినిధులను అభినందన

### స్మశాన వాటిక అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పిలుపు

**విశాలాంధ్ర-కావలి :** కావలి పట్టణం ఉత్తర శివార్లలోని రోటరీ క్లబ్ స్మశాన వాటికలో నాలుగు దహనశాలలకు శంకు స్థాపన కార్యక్రమాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం నిర్వహించారు. అంకినపల్లి రమేష్ రెడ్డి సొంత నిధులతో సుమారు రూ.40 లక్షలు వెచ్చించి వీటిని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివుడు నెలకొని ఉండే స్మశానం దేవాలయంతో సమానమని స్మశాన వాటికను ఆధునీకరించడానికి ముందుకు వచ్చిన దాతను ఈ సందర్భంగా అభినందించారు. కావలి పట్టణంలో ఉత్తరం వైపున ఉన్నటువంటి స్వర్గధామం కావలి హిందువుల పాలిట దేవాలయం అని, ఈ స్మశాన వాటికను రమేష్ రెడ్డి దాతృత్వంతో రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో శంకు స్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వారి అందరినీ కూడా పేరు పేరున అభినందిస్తున్నానన్నారు. దాతలు పోతూ తీసుకుపోయేది కీర్తి మాత్రమే అని, ఎన్ని కోట్లు గడించినా ఎన్ని ఆస్తులు సంపాదించినా ఆఖరికి ఆరు అడుగుల నేలే మనదని, మిగతాదంతా కూడా కీర్తి కోసమే అని అందుకే ఈ ప్రాంత అభివృద్ధికి ముందుకు వచ్చినటువంటి రమేష్ రెడ్డిని అభినందిస్తున్నానని అన్నారు. గతంలో కూడా ఎంతో మంది దాతలు దర్శి సేవా సంస్థ, డాక్టర్ ఓబయ్య, ఈవిఎస్, అభ్యుదయ సేవా సంస్థ, కనమర్లపూడి కోటేశ్వరరావు, ఇలా ఎంతో మంది దాతలు కూడా స్మశాన వాటికను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కావలిలో బాలకృష్ణారెడ్డి రెడ్డి ఏర్పాటు చేసినటువంటి స్మశాన వాటిక, దివంగత కలికి యానాది రెడ్డిని ఖననం చేసిన పాపిరెడ్డి చెరువు పక్కన ఉన్న స్మశాన వాటిక, ఇలా ఈ మూడు ప్రాంతాలను దాతలు ముందుకువచ్చి అభివృద్ధి చేస్తే నిజంగా మన జన్మభూమికి మనం రుణం తీర్చుకున్నట్లవుతుందని తెలిపారు. స్మశాన వాటికల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు.